



నేటి దినపత్రిక **సూర్య** www.suryaa.com

**19** వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

బుధవారం 29 అక్టోబర్ 2025 పేజీలు 8



# నిండాముంచిన మొంథా తుఫాన్

## రైతులకు భారీగా పంట నష్టం

హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ : బాపులపాడు మండలంలో మొంథా తుఫానుతో ఆస్తి(పంట,ఇళ్లు) నష్టం మంగళవారం నుండి మొదలైంది. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టినా పంట నష్టం జరుగుతోంది. సోమవారం చిరుజల్లులతో మొదలైన వర్షానికి, మంగళవారం ఉదయం నుండి ఈదురుగాలులు తోడయ్యాయి. బాపులపాడు మండలం ఆరుగొలను, తిప్పనగుంట, ఓగిరాల గ్రామాల్లో ఈదురుగాలులకు చేతికి వచ్చిన వరిపంట నేలకొరిగింది. 10నుండి20 రోజుల్లో కోతకు వచ్చిన 500ఎకరాలకు పైగా సాగు చేసిన స్వర్ణరకం వరిపంట మిగతా 2లో...

మొంథా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కునేందుకు

# అన్ని ఏర్పాట్లు చేశాం

♦ మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్

కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ : మొంథా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సిద్ధంగా ఉందని రాష్ట్ర కార్మికులు, కర్మాగారాలు, బాయిలర్లు, బీమా వైద్య సేవల శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావుతో కలిసి మచిలీపట్నం మండలంలోని 2లో






# ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ :** మొంథా తుపాను నేపథ్యంలో విజయవాడ అర్బన్ పరిధిలో కొండ ప్రాంతాల ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టిపెట్టడం జరిగిందని.. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంగళవారం మంత్రి సత్యకుమార్ యాదవ్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్, వ్యవసాయం, ఇరిగేషన్, అగ్నిమాపక తదితర శాఖల

ముప్పు పొంచి ఉన్న ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాం

రియల్ టైమ్ డేటా ఆధారంగా క్షేత్రస్థాయి బృందాల చర్యలు

అవసరమైన ఔషధాలను అందుబాటులో ఉంచాం

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, మంత్రి సత్యకుమార్ యాదవ్

మిగతా 2లో

- ఎన్టీఆర్ జిల్లా తుపాను ప్రత్యేక అధికారి & సీనియర్ ఐఏఎస్ శశిభూషణ్ కుమార్
- కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ (సీసీసీ) పరిశీలన
- జిల్లా యంత్రాంగం చేపట్టిన తుపాను ప్రతిస్పందన చర్యలపై సంతృప్తి
- ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచన
- సాంకేతిక పరిజ్ఞానంతో గమనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ
- నగరవాసులు ఇళ్లలోనే ఉండాలని, దుకాణాలు మూసి ఉంచాలని సూచన

తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా

# అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం

విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ : తుపానును ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ఎన్టీఆర్ జిల్లా తుపాను ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఏఎస్ శశిభూషణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశతో కలిసి కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఆయన పరిశీలించి, జిల్లావ్యాప్తంగా చేపట్టిన చర్యలను అడిగి తెలుసుకున్నారు. విపత్తు ఎదుర్కోవడానికి అవసరమైన జెసిబి, ట్రాక్టర్లు, యంత్రాలను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, ● 2లో..



(మొదటిపేజీ తరువాయి)

## నిండాముంచిన మొంథా తుఫాన్



నేలకొరిగిపోయిందని రైతులు వాపోతున్నా రు. తుఫాన్ ప్రభావం పెరిగేకొద్దీ పంటన ష్టం మరింత పెరిగే అస్కారముందని, చేతికి వచ్చిన పంటను ప్రతిసారీ తుఫాన్ తీసుకు పోతోందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామంలో నీలాపు రంగారావుకు చెందిన రేకులఇల్లు (పురాతనమైనది) వర్షానికి నాని గోడలు బీటలు రావడంతో వీఆర్వో బాజీరావు ఇంటిని ఖాళీ చేయాలని కోరారు. కొత్త మల్లవల్లి గ్రామంలో మందాడ గోవిందు్కు చెందిన గోడ కూలిపోయింది. ఘ టనా స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని తెలిపారు. ఈదురుగాలులతో కూడిన వర్షం పెరుగుతున్న నేఫథ్యంలో మరిన్ని గ్రామాల్లో అస్తి నష్టం సంభవించవచ్చని అధికారులు మందస్తు హెచ్చరిక జారీ చేశారు.

### తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా
## అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం




కీలక శాఖల సిబ్బంది తుపాను ప్రతిస్పందన చర్యలలో నిమగ్నమై ఉన్నారని చెప్పారు. అన్ని వసతులతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారని, క్షేత్రస్థాయి యంత్రాంగమంతా సమర్థవంతంగా పనిచేస్తోందని చెప్పారు. అవసరమైన యంత్రాలు, సామాగ్రి అందుబాటులో ఉన్నాయని, ఆస్తి ప్రాణ నష్టాలు సంభవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పారు. ఇప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. ఇది తీవ్ర తుపాను అని, ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ఏర్పాట్లు, చర్యలపై తమ ఫీడ్ బ్యాక్ ఇవ్వొచ్చని చెప్పారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... అవేర్ వెబ్సైట్ ద్వారా తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే తుపాను ముప్పు పొంచి ఉన్న గ్రామాల, ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని చెప్పారు. వర్షపు నీరు రోడ్లపై నిలవకుండా కాలువల్లోని నీటిని నియంత్రిస్తు న్నామని, బుడమేరుపై దృష్టి సారిస్తున్నామని చెప్పారు. మంగళవారం నగరంలో భారీ వర్షం కురుస్తుందన్న హెచ్చరికల నేపథ్యంలో నగరవాసులు బయట తిరగవద్దని, దుకాణాలు మూసి ఉంచాలని సూచించారు. రైతులు పంట కోతలు కోయరాదని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్ళవద్దని సూచించారు.

## ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి



అధికారులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ, ఆర్టీజీఎస్ సూచనలు మేరకు జిల్లాలో విపత్తును ఎదుర్కొనేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రత్యేకంగా ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా విజయవాడ అర్బన్ ప్రాంతంలో కొండ ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడేందుకు అవకాశమున్న ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి.. ముప్పు ఉన్న ఆవాసాల్లోని వారిని పునరావాస కేంద్రాలకు తరలిం చి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు. నిండు గర్భిణీలతోపాటు తక్షణ వైద్య సాయం అవసరమైన వారిని గుర్తించి సమీప ఆసుపత్రులకు తరలించి.. సేవలందిస్తున్నట్లు తెలిపారు. దుర్బలమైన 25 రహదారులను, ఆరు చెరువులను గుర్తించి ప్రత్యేక ప్రణాళికతో అప్రమత్తంగా ఉన్నట్లు వివరించారు. అవసరమైన మందులతో పాటు 108, 104 ద్వారా సమర్థవంతంగా సేవలందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అన్ని పీహెచ్‌సీల పరిధిలో వాహనాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. వర్షాలు పడుతున్నప్పుడే కాకుండా తర్వాత కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని.. అంటు రోగాలు వ్యాప్తి చెందకుండా వైద్య ఆరోగ్య శాఖ.. సమన్వయ శాఖలతో కలిసి పనిచేస్తోందని మంత్రిసత్యకుమార్ యాదవ్ తెలిపారు.

### పునరావాస కేంద్రాన్ని సందర్శించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

మంత్రి సత్యకుమార్ యాదవ్.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి విజయవాడ అర్బన్ పరిధిలోని చిట్టినగర్ రాకేష్ ఈఎం హైస్కూల్‌లోని పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్నవారితో మాట్లాడి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. అధికార యంత్రాంగం చేసిన ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు.

### మొంథా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు
# అన్ని ఏర్పాట్లు చేశాం



(మొదటిపేజీ తరువాయి)

తాళ్లపాలెం పంచాయతీ గిరిపురంలో మండల పరిషత్ పాఠశాల లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడి ప్రజలతో అందరూ బాగున్నారా అని వారు విచారించారు. అనంతరం మంగినపూడి బీచ్ ను సందర్శించి అక్కడ ఎగిసిపడుతున్న అలలను, బలమైన ఈదురుగాలులను పరిశీలించారు. అనంతరం జిల్లా ఇన్చార్జి మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం అంతా పూర్తిగా ఏర్పాట్లు చేసిందన్నారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, ప్రమాదాలు ప్రాంతాల నుండి ప్రజలను తరలించేందుకు 222 సురక్షిత పునరావాస కేంద్రాలను గుర్తించామన్నారు. అందులో అవసరాన్ని బట్టి 162 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అందులో ప్రస్తుతం ఉన్న 2,497 కుటుంబాలకు కావలసిన మంచినీరు, ఆహారం తదితర మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. జిల్లాలో రెండు ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అందులో ఒకటి మచిలీపట్నం రెండవది గుడివాడలో ఉన్నాయన్నారు. అలాగే నావికాదళం, సైనిక దళం సేవలను కూడా అవసరమైన పక్షంలో వినియోగించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రెవెన్యూ, పోలీసు, విద్యుత్తు తదితర అన్ని ప్రభుత్వ శాఖలు తుఫాను సహాయక చర్యలు చేపట్టేందుకు చాలా అప్రమత్తంగా ఉన్నారన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినకుండా మొబైల్ నెట్వర్క్ సంబంధించి అదనంగా జనరేటర్లు ఏర్పాటు చేసామన్నారు. అలాగే అన్ని పునరావాస కేంద్రాల్లోనూ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులను అందుబాటులో ఉంచామన్నారు. వాతావరణ శాఖ ప్రకటించిన తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో విద్యార్థులందరికీ సెలవులు ప్రకటించామని వారితో పాటు ప్రజలందరూ కూడా బయటకు రాకుండా సురక్షితంగా వారి ఇండ్లలోనే జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని సహకరించాలన్నారు. మంత్రివర్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి వాయుగుండంగా మారి తీవ్రమైన



తుఫానుగా రూపాంతరం చెందిందన్నారు. ఈరోజు రాత్రికి మచిలీపట్నం కాకినాడ మధ్యలో మొంథా తుఫాను తీరం దాటనుందన్నారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు సజావుగా చేశామన్నారు. జిల్లాలో గత రెండు మూడు రోజులుగా రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తుఫాను రాబోతుందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరడం జరుగుతున్నదన్నారు. రెవెన్యూ, పోలీసు తదితర అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో తుఫాను ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాకు రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు వచ్చాయని ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చినా కాపాడేందుకు వారు సిద్ధంగా ఉన్నారన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా వారి కోసం జిల్లాలో 200 పైగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని, వారికి మంచినీరు, ఆహారము తదితర మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ప్రజలకు మంచినీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా జనరేటర్ ఏర్పాటు చేసి మంచినీటిని సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. మచిలీపట్నంలో ఈరోజు ఇప్పటివరకు 21 మిల్లీమీటర్ల వర్షం కురిసిందన్నారు. వర్షపాతం ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఈదురుగాలులు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో వీస్తున్నాయని, ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు సముద్రం ఉధృతంగా ఉందన్నారు. చెట్లు, గోడలు పడిపోయి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ప్రాణ నష్టం జరగకుండా అక్కడి ప్రజలను యుద్ధ ప్రాతిపదికన సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామన్నారు. నగరంలో మురికి కాలువలో పూడికలు తీయడంతో పాటు ఆక్రమణలు తొలగించడం వలన కొంత మేరకు వరద నీరు ప్రవాహం సజావుగా సాగుతుందన్నారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ మొంథా తుఫాను వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం చాలా అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్త చర్యలు తీసుకుందన్నారు. ప్రమాదం జరిగే ప్రదేశాలను ముందుగానే గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకునీ సహకరించాలన్నారు. ఈ పర్యటనలో మంత్రులు వెంట మచిలీపట్నం డివిజన్ ఇంచార్జ్ గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, ఎంపీడీవో వెంకటేశు, తహసిల్దారు నాగభూషణం మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## మొంథా తుపాను నేపథ్యంలో కొండ ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన సీపీ



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** మొంథా తుపాను నేపథ్యంలో ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ, ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పూర్తి అప్రమత్తంగా ఉండేందుకు అన్నీ శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ పటిష్టమైన బంధోబస్త్ ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలోని కొండ చరియలు విరిగిపడేందుకు అవకాశమున్న కొండ ప్రాంతాలను పరిశీలించి అక్కడి ప్రజలకు మొంథా తుపాను నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ప్రకృతి వైపరీత్య ప్రమాధాలకు గురికాకుండా ఉండాలనే సదుద్దేశంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు/ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ.... మొంథా తుపాను నేపథ్యంలో ప్రజల భద్రతకు భరోసా కల్పిస్తూ, ఎక్కడా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరక్కుండా ఉండేందుకు సిబ్బంది అంధర్ని అప్రమత్తం చేసి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టడం జరిగింధని, ఎక్కడైనా వాగు లు వంకలు పొంగినా వెంటనే డ్రోన్ కెమెరాల ద్వారా ఆ ప్రదేశాలను పర్య వేక్షిస్తూ ఎప్పటికప్పుడు సమస్య తీవ్రతను గమనిస్తూ అధికారులకు తెలియజేసే విధంగా చర్యలు చేపట్టినట్లు, అధేవిధంగా కొండ ప్రాంతాల ప్రజలను అప్రమ త్తం



చేయడం జరుగుతుందని తెలియజేశారు. అన్నీ శాఖలను సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో పశ్చిమ ఏ.సి.పి. దుర్గారావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ చిన్న కొండల రావు, ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ గురు ప్రకాష్, ఎస్.బి.ఇన్స్పెక్టర్ డి.వి.రమణ, ఇన్స్పెక్టర్ గుణరామ్ సిబ్బంది పాల్గొన్నారు.



## అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### తుఫాను పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే యార్లగడ్డ..



**గన్నవరం, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో గన్నవరం మండలంలోని కేసరపల్లి ఎస్టీ కాలనీ ఎంపీపీ పాఠశాలలో ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రాన్ని గన్నవరం శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సోమవారం పరిశీలించారు. తుఫాన్ కారణంగా ఇళ్లను వీడి కేంద్రంలో నివసిస్తున్న ప్రజలను పరామర్శించి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ.. తుఫాన్ ఎన్ని రోజులు కొనసాగినా ప్రభుత్వం నిధులతో పాటు నా సొంత నిధులతోనూ మీ అందరికీ కావలసిన అన్ని సౌకర్యాలు, భోజనం, వసతి ఏర్పాట్లు చేస్తాను అని బాధితులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆయన స్వయంగా ప్రజలకు భోజనం వడ్డించారు. నియోజకవర్గ పరిధిలో కేసరపల్లి, గౌడ్‌పేట, చనుపల్లి వారి గూడెం, జడ్పీ హైస్కూల్ తదితర ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో వసతి, భోజనం, తాగునీరు, వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయని పేర్కొన్నారు. దేవుడి దయవల్ల ఈసారి తుఫాన్ ప్రభావం అంతగా లేదు. గతంలో వరదల సమయంలో నా సొంత నిధులతో సుమారు రూ.2 కోట్లు వెచ్చించి బాధితులకు భోజన సదుపాయాలు కల్పించాను. ఈసారి కూడా ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకున్నాం అని ఎమ్మెల్యే యార్లగడ్డ స్పష్టం చేశారు.

## మొంథా తుఫాన్ పై అవగాహన కార్యక్రమం




**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం స్టేషన్ పరిధిలో పోలీస్ కమీషనర్ రాజ శేఖర్ బాబు ఆదేశాల మేరకు, వెస్ట్ జోన్ ఏసీపీ దుర్గా రావు సూచనల ప్రకారం ప్రజలను అప్రమత్తం చేస్తు,తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి కొండపల్లి మున్సిపాలిటీ పుట్టలమ్మ కాంప్ వద్ద అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించిన ఇబ్రహీంపట్నం స్టేషన్ సి ఐ చంద్రశేఖర్వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజలు ఎటువంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రమాదానికి గురవకూడదనే ఉద్దేశంతో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని సిఐ చంద్రశేఖర్ తెలిపారుకావున ప్రజలు దయచేసి తమకు సహకరించాలని కోరారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగినా టోల్ ఫ్రీ నెంబర్ లకు లేకుంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని,అధికారుల ఫోన్ నంబర్లు ప్రజలకు తెలియజేశారు.

## బుడమేరు పరివాహక ప్రాంతంలో గుర్రపుడెక్క, తూటుకాడ తొలగింపు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ నేపథ్యంలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు కూటమి శ్రేణులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. విజయవాడ రూరల్ మండలంలోని బుడమేరు పరివాహక ప్రాంతంలో రాయనపాడు, గొల్లపూడి, గ్రామాల పరిధిలో గుర్రపుడెక్క, తూటుకాడ తొలగించారు. ఒకవేళ అకస్మాత్తుగా వరదలు వచ్చినప్పుడు నీటి ప్రవాహానికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టినట్లు కూటమి నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ కాటంనేని పూర్ణ, గ్రామ టీడీపీ అధ్యక్షులు శీలంనేని సాంబశివరావు తెలిపారు.

## వానలో సైతం సహాయ చర్యలు చేపట్టిన లంక లితీష్



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ ఆధ్వర్యంలో రెండో రోజు మైలవరం పట్టణంలో హరిజన వాడ వద్దా కాలువ ప్రమాదకారంగా వున్నది అని తీయజేసినావెంటనే స్పందించి వానలో సైతం సహాయ చర్య చేస్తూ కాలువల పూడిక తీతలు తీస్తూ, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు తెలుగు యువత పాల్గొన్నారు.

# తుఫాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నాం

### ఎలాంటి ప్రాణ నష్టం జరక్కుండా పకడ్బందీ చర్యలు : మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** అధికారుల సమన్వయంతో జిల్లాలో మొంథా తుపాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు చేపట్టి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం మధ్యాహ్నం మంత్రి కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మొంథా తుపాను జిల్లా ప్రత్యేక అధికారి, పర్యాటక శాఖ ఎండి, కాట ఆమ్రపాలి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలసి తుపాను ప్రభావంతో జిల్లాలో సంభవించనున్న భారీ వర్షాలు, ఈదురు గాలులకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలపై శాఖల వారీగా అధికారులతో చర్చించారు. తీరం దాటే సమయంలో అధిక వర్షాలు కురిసినప్పుడు నగరంతోపాటు పంట పొలాలకు ముంపు ప్రభావం తలెత్తకుండా ఉండేందుకు ముందుగానే ప్రధాన డ్రైనేజీలు అయిన శివగంగ, గుండేరు, లజ్జబండ మురుగు కాలవలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల కట్టలను బలోపేతం చేయాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు. అదేవిధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ తుఫాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు శాయశక్తులా కృషి చేయాలని అధికారులను కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మచిలీపట్నం కాకినాడ మధ్య మొంథా తుపాను తీరం దాటనున్నదని తెలుపుతూ, దాని పర్యవసానాలను ఎదుర్కొనేందుకు అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని తెలిపారు. శ్రీకాకుళం నుంచి నెల్లూరు ప్రాంతం వరకు తుఫాను ప్రభావం ఉండనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించి కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్టిజిఎస్) వ్యవస్థ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో కూడా జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసి జిల్లా ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం నిరంతరం పరిస్థితులను సమీక్షిస్తోందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు జిల్లాలో ఇప్పటికే దాదాపు 165 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 6 వేల మందికి పైగా ప్రజలకు పునరావాసం కల్పించి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ తుపాను వల్ల సుమారు 16 వేల మందికి పైగా ప్రభావం చూపే అవకాశం ఉందని, మిగిలిన వారిని కూడా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామన్నారు. ఈ విపత్తు వల్ల ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ఉండే విధంగా ప్రభుత్వ పరంగా అన్ని రక్షణ చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. తీరం దాటే సమయంలో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని చెబుతూ, ప్రజలందరూ దీనిని దృష్టిలో పెట్టుకొని సురక్షితమైన ప్రాంతాలలో ఉండాలని కోరారు. జిల్లా ప్రత్యేక అధికారి కాట ఆమ్రపాలి మాట్లాడుతూ తుఫాను పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని ప్రణాళికలతో జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం, మురుగు కాలువలు పొంగిపొర్లకుండా అడ్డంకులు తొలగించడం, విద్యుత్ స్తంభాల కూలిపోతే పునరుద్ధరించడం, రహదారులు కొట్టుకుపోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా అధికారులతో కూడిన బృందాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జిల్లాలో లోతట్టు ప్రాంతంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు వారికోసం 165 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రస్తుతానికి 6,618 మంది ప్రజలను తరలించి అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఇంకా రావలసిన వారిని కూడా తరలించేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. తీరం దాటే సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడతాయని, ఆలోపుగానే అవసరమైన నిత్యవసర సరుకులతోపాటు పిల్లలకి అవసరమైన పాలు, పండ్లు, ఔషధాలు, సరిపడ తాగునీరు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎలక్ట్రానిక్ ఉపకరణాలు పాడవకుండా ఉండేందుకు స్విచ్లు ఆఫ్ చేసుకోవాలని సూచించారు. తుపాను వల్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిన వెంటనే పరిస్థితులను పునరుద్ధరించేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేశామని, మొత్తంగా తుఫాను పరిస్థితులను అధిగమించేందుకు అన్ని విధాలుగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఏఎస్పి సత్యనారాయణ, జడ్పీ సీఈవో కన్నమనాయుడు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ జెడ్పిటిసి లంకే నారాయణ ప్రసాద్, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సహాయక శిబిరాలను సందర్శించిన జనసేన నేతలు



**జి.కొండూరు మేజర్ న్యూస్:** శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, జనసేన పార్టీ మైలవరం ఇంచార్జి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) ఆదేశానుసారం మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలలో బాధిత ప్రజల కొరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగా ఈరోజు కొండపల్లి మున్సిపాలిటీలో ఏర్పాటు చేయబడిన పునరావాస కేంద్రాలను జనసేన పార్టీ నాయకులు సందర్శించి, ప్రజలకు అందుబాటులో ఉండాలని జనసైనికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బిలియాశెట్టి శ్రీకాంత్, మున్సిపాలిటీ అధ్యక్షులు చెరుమల్లి సురేష్, సెంట్రల్ ఆంధ్రా సభ్యులు యర్రంశెట్టి నాని, అశోక్ బాబీ పాల్గొన్నారు.

## శానిటేషన్ పనులను పరిశీలిస్తున్న పీవీ ఫణి కుమార్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తుఫాన్ కారణంగా మెయిన్ రోడ్డు మీద వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శానిటేషన్ సిబ్బందితో తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్ మెయిన్ డ్రైనులో వ్యర్థాల తొలగింపును పరిశీలిస్తున్నారు.

## అందరూ అప్రమత్తంగా ఉండాలి : చైర్మన్ చిట్టిబాబు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో వార్డుల్లో మునిసిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు పర్యటించారు. వార్డుల్లో ఉన్న చెత్తను పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ప్రధానంగా ఏఏ ప్రాంతంలో డ్రైనేజీలు పొంగుతున్నాయో వాటిని గుర్తించి యుద్ధప్రాతిపదికన పూడికలు తీయించారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో వర్షం కారణంగా వరద నీరు వచ్చే అవకాశం ఉన్నందున ముం దస్తు చర్యల్లో భాగంగా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అదే విధంగా కృష్ణా నది పరివాహక ప్రాంతం, లోతట్టు ప్రాంతాల్లో నివసించేవారు ఇబ్రహీంపట్నం, కొండపల్లిలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి వెళ్ళాలని చైర్మన్ చిట్టిబాబు సూచించారు. తుఫాన్ ప్రభావం వల్ల వర్షంతో పాటు ఈదర గాలులు వీస్తాయి కనుక ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో కాల్వలను, పోరంబోకు భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వల్ల అకాల వర్షాలు పడినప్పుడు వరదనీటి ప్రభావం వల్ల కొన్ని ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయని మా దృష్టికి వచ్చిందని వాటిని గుర్తించి తొలిగిస్తామని, మునిసిపాలిటీ పరిధిలో అనేక ఆక్రమణలు ఉన్నాయని వాటినిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మునిసిపాలిటీ ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా సమస్య ఉంటే తెలియజేయాలని అధికారుల సమన్వయంతో సమస్యను పరి ష్కరిస్తామని తెలిపారు. మునిసిపాలిటీ, రెవెన్యూ, విద్యుత్ శాఖ, ఎస్డిఆర్ఎఫ్, ఇరిగేషన్, పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఇబ్ర హీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మైక్ ద్వారా మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. అవసరం ఉంటే తప్ప అనవసరంగా ఎవరూ బయట తిరగవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మునిసిపాలిటీ కమిషనర్ రమ్య కీర్తన, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, ఏఈ మౌస్మీ గనియా, టిడిపి నాయకులు కొత్తపల్లి ప్రకాష్, కరిమి కొండ బాలాజీ, పులి దాసు, జనార్ధన్ స్వామి దాసు తదితరులు పాల్గొన్నారు.

### ఐఎఫ్ఎల్ గ్రీన్ కంపెనీ లిమిటెడ్ కంపెనీలో..

# డైరెక్టర్స్, ప్యానల్ మెంబర్స్ అక్రమాలకి పాల్పడ్డారు



- వారిని పోలీసులు అరెస్ట్ చేశారు
- న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తా
- కంపెనీ, ఫౌండర్ చైర్మన్ బొమ్మగారి బాలకృష్ణ

**విజయవాడ అక్టోబర్ 28 మేజర్ న్యూస్ :** ఐ ఎఫ్ ఎల్ గ్రీన్ కంపెనీ లిమిటెడ్ కంపెనీలో డైరెక్టర్స్, ప్యానల్ మెంబర్స్ అక్రమాలకి పాల్పడ్డారని కంపెనీ, ఫౌండర్ చైర్మన్ బొమ్మ గారి బాలకృష్ణ ఆరోపించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడారు. కంపెనీలో అక్రమాలకి పాల్పడిన డైరెక్టర్స్, ప్యానల్ మెంబర్స్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. అక్రమాలకి పాల్పడిన వారిపై న్యాయపోరాటం చేస్తున్నామని తెలిపారు. “2021 ఢిల్లీలో ఐ ఎఫ్ ఎల్ గ్రీన్ కంపెనీ లిమిటెడ్ ఢిల్లీలో ప్రారంభమైంది. తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాలలో శాఖలను ఏర్పాటు చేయడం జరిగింది. అగ్రికల్చర్ ప్రొడక్ట్స్ లపై రైతులకు రుణాలు మంజూరు చేయడం, పొదుపు చేయించడం రైతులకు మంచి సూచనలు, సలహాలు అందజేస్తూ అగ్రికల్చర్ ఉత్పత్తులను రైతుల చే బహిరంగ మార్కెట లో విక్రయించేవాళ్లం. నా శ్రమ నా చెమటతో అహోరాత్రులు శ్రమించి కంపెనీని ఓ స్థాయికి తీసుకు వచ్చిన తర్వాత కంపెనీలో డైరెక్టర్స్, ప్యానల్ మెంబర్స్ నా కంపెనీ బ్రాండ్ ను వాడుకొని రైతులకు నకిలీ బాండ్లు, రసీదులు, సృష్టించారని” చెప్పారు. ఈ విషయం మా కంపెనీ దిష్టికొచ్చింది. ఫిబ్రవరి 15 వాళ్ళు ఎటువంటి సర్టిఫికెట్లు లేకుండా రాజమండ్రిలో ఇనాకుల ఫార్మర్స్ లైఫ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ అనే కొత్త బ్రాంచ్ ప్రారంభించారు. ఆ రోజు నుండే మాకు రావలసిన పొదుపు చెల్లించకపోవడం, రైతులకు రసీదులు ఇవ్వకపోవడంతో రైతులు నాకు ఫిర్యాదు చేశారు. వారు అక్రమంగా డబ్బులు వసూలు చేసికొని వాళ్ళ అకౌంట్లో జమ చేసుకునేవారు. ఆ తరువాత నేను నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ని మార్చి 10న ఆశ్రయించారు. దీనిపై కొంతమంది రైతు సోదరులు నాకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఏప్రిల్ 10న హైదరాబాద్ మాదాపూర్ ఎఫ్ ఐ ఆర్ నమోదు చేశారు. ఇంకా వీరి ఆగడాలు హెచ్చు మీరి పోవడంతో జంగారెడ్డి గూడెంలో పిర్యాదు చేయటంతో పోలీసులు కేసు విచారణ చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇప్పుడు వరకు కంపెనీ పెట్టిన తర్వాత మా కంపెనీ తరపున ఒక్క ఒక చెక్ బౌన్స్ కూడా నమోదు కాలేదు. నా మీద దురుద్దేశంతో అల్లూరి జిల్లా గంగవరంలో ఫాల్స్ పిర్యాదు చేయడం జరిగిందని” కంపెనీ, ఫౌండర్ చైర్మన్ బొమ్మ గారి బాలకృష్ణ చెప్పారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు



**నాగాయలంక మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పరిధిలోని బంగాళాఖాతానికి సమీపంలో 22 గ్రామాలు కలవు మెందా తుఫాన్ నేపథ్యంలో గవర్నమెంటు వారి ఆదేశానుసారం కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ ఉదయం తుఫాన్ ముందస్తు జాగ్రత్తలో భాగంగా నాగాయలంక గ్రామంలో పర్యటించారు. ముందుగా గ్రామములోని రోడ్ల వెంట ఉన్న బ్యానర్లను హోర్డింగ్లను తొలగించమని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ అవనిగడ్డ జి యువకుమార్‌కి నాగాయలంక సబ్ ఇన్స్పెక్టర్ కలిదిండి రాజేష్‌కి తెలియపరిచారు. వెంట నాగాయలంక తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ విచ్చేసి పునరావస్థ కేంద్రాల తనిఖీ నిమిత్తం నాగాలంక గ్రామంలోని 33/11 కేవీ సబ్ స్టేషన్ ఆవరణలో విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వారిని ప్రజలకు విద్యుత్ ద్వారా స్తంభాల పడిపోయిన సకాలంలో విద్యుత్ నిలిపివేసి ప్రాణ నష్టం లేకుండా చెయ్యమని విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయం ప్రజలకు అందుబాటులో ఉండమని తెలియపరచి అచ్చుట నుండి కృష్ణా నది ఒడ్డున ఉన్న పుష్కర్ ఘాటు వద్దకు వెళ్లి పోస్టర్ ఘాట్ ప్రాంతాలను పరిశీలించి తుపాన్ ప్రమాద రీత్యా గాలివాన బీవత్సం వర్షం రీత్యా ప్రజలను నదీ ప్రవాహంలోకి అనుమతించరాదని ఇచ్చుట ఉన్న కృత్రిమంగా ప్రతిష్టించిన శివలింగము వద్దకు భద్రత దృష్ట్యా మొంథా తుఫాన్ దృష్ట్యా భక్తులను అనుమతించరాదని తాత్కాలికంగా ఇచ్చుట జరుగు కార్యక్రమాలు రద్దు పరచమని తెలియపరిచారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వెంటనే నాగాయలంక మార్కెటింగ్ యాడ్ సంగమేశ్వరం నాలి భావదేవరపల్లి చుట్టుపక్కల ఉన్న ప్రదేశాలను పరిశీలించి ముందస్తు జాగ్రత్తలో భాగంగా పునరావస కేంద్రాలలో చేపట్టవలసిన భద్రతా చర్యలను పర్యవేక్షణ చేసినారు అధికారులకు దిశ దశ నిర్దేశం చేశారు. వెంటనే మొంథా తుఫాన్ దృష్ట్యా అప్రమత్తమైన గ్రామపంచాయతీ అధికారులు వారి వారి సిబ్బందితో విధుల నియమిత్వం ప్రజలకు కావాల్సిన వసతులను పునరాస కేంద్రాలను రోడ్లపైన ఉన్న వృద్ధులను ప్రజల తాగునీటి నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే వెంటనే మంచినీరు అందించే దిశగా మంచినీటికి అవసరమైన జనరేటర్స్ గవర్నమెంట్ డాక్టర్ సలహా మేరకు వైద్య సదుపాయాలు పురావస కేంద్రాల్లో ఉన్న వారికి ఆహార సదుపాయాలు కల్పించి ముందస్తు జాగ్రత్తలు పాటించుచున్నారు.

# దివిసీమ తీర ప్రాంతంలో పునరావస కేంద్రాలలో పరిశీలించిన ఎస్పీ





**నాగాయలంక అక్టోబర్ 28 మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ దృష్ట్యా నాగాయలంక గ్రామంలో ఈరోజు కృష్ణాజిల్లా సూపర్ ఇండెంట్ ఆఫ్ పోలీస్ విద్యాసాగర్ నాయుడు తుఫాన్ పునరావస కేంద్రాలలో అందిస్తున్న సదుపాయాలపై తీర ప్రాంత గ్రామమైన బంగాళాఖాతానికి అతి సమీపానగల ఏటి మొగ పునరావస కేంద్రాన్ని సందర్శించి పునరావసర కేంద్రంలో గల ప్రజలకు అందుతున్న సదుపాయాలపై ఆరా తీసినారు తీర ప్రాంత ప్రజలను తుపాన్ భద్రత దృష్ట్యా వారు వారి ప్రదేశాలలో గవర్నమెంట్ వారు, ఏర్పరచిన పునరావస కేంద్రాలలో వేచి ఉండమని నిరుపేదలకు ఇండ్లు లేని వారు పడిపోయే స్థితిలో గృహాలు కలవారు తాటాకు ఇల్లు గలవారు పునరాసా కేంద్రాలలో సకల సదుపాయాలు ఆహారం మంచినీరు సమకూర్చినారని నిరంతరం ప్రజలకు అందుబాటులో అధికారులు ఉంటారని, వారికి కావలసిన డాక్టర్స్ కూడా అందుబాటులో కలరని తెలియజేశారు. అనంతరం పరిశీలన నిమిత్తం ఏటి మొగ గ్రామం నుండి ఎదురు మొండి పంటికి వెళ్లే రహదారిని పరిశీలించి ప్రస్తుతం తుఫాను దృష్ట్యా తాత్కాలికముగా నది ప్రాంత వాహనాలను ప్రజలను అనుమతించమని సహకరించమని తెలియజేశారు. నాగాయలంక గ్రామంలో క్రితం రోజు నుం డి గాలి బీభత్సంతో నిరంతరం వర్షపాతాలతో విద్యుత్ స్తంభాలు రేకుల షెడ్లు పాత భవనాలు వాటిపైన అమర్చిన ఎడ్వర్టైజ్మెంట్ బోర్డు గాలికి ఎగిరి నానా భీబత్సం సృష్టించుతున్నాయి. గత రాత్రి నుండి విద్యుత్ శాఖ వారికి నిరంతరం నిరంతరం ఏదో ఒక విధముగా అంతరాయము కలుగుచున్నది గాలివానకు బస్టాండ్ ప్రాంగణంలోని వృక్షాలు 11 కె.వి స్తంభాలపై పడిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయము కలిగినది వెంటనే నాగాయలంక విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ జి వెంకట్ రాజ్ పరిశీలించి ఉదయం నుండి గ్రామంలోని గాలికి విరిగిపోయిన స్తంభాలు పైన పడి విద్యుత్ కు అంతరాయము కలిగించి స్థంబలను డామేజీ చేసి వాలిపోయిన చెట్లను వారి సిబ్బంది సహాయ సహకారంతో కాంట్రాక్టర్ సహాయ సహకారముతో ట్రిమ్మింగ్ చేయించు చూ భారీ వృక్షాలను తొలగించుచున్నారు.

## తుఫాను దృష్ట్యా పునరావాసానికి పెడన మార్కెట్ యార్డ్ సిద్ధం

### చైర్మన్ భీముని అనంతలక్ష్మి వెల్లడి



**పెడన, మేజర్ న్యూస్:** మొంథా తుఫాన్ తీరం దాటుతున్న నేపథ్యంలో పల్లపు ప్రదేశాలలో ఉండే ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ప్రజలు పెడన వ్యవసాయ మార్కెట్ యార్డులో తరలి రావాలని స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ భీముని అనంతలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ మెంతా తుఫాన్ తీరం దాటే సమయంలో విస్తృతంగా గాలులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారులను అప్రమత్తం చేసిందని తెలిపారు. ప్రత్యక్ష పరిస్థితులు పెడన వ్యవసాయ మార్కెట్లో పునరావసానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అంతేగాక పునరావసానికి వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తన సోదరుడు కొరియర్ శీను అన్నయ్య ఏర్పాట్లు చేస్తున్నాడని అన్నారు. మార్కెట్ యార్డ్ లో ఉన్న అధికారులు కూడా 24 గంటల్లో అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు.

### తుఫాన్ తీరం దాటే వరకూ

## యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



**పెడన, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ తీరం దాటే సమయంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని చెబుతూ,పట్టణంలో తుఫాన్ పునరావాస కేంద్రాలలో వసతులను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేస్తున్నామని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు ఆయన పట్టణంలో లోతట్టు ప్రాంతాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలి అని కోరుతూ వ్యవసాయ అధికారులతో తుఫాన్ రక్షణ ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలి అని అంటూ గంటకు 100కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు.ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములం కావాలి కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## గన్నవరం ప్రజలకు పోలీసుల అప్రమత్తత సూచన

### తుఫాన్ ప్రభావం తీవ్రం - సురక్షితంగా ఇళ్లల్లోనే ఉండండి

### సీఐ బి. వెంకట శివప్రసాద్



**గన్నవరం, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలంతా అత్యంత అప్రమత్తంగా ఉండాలని గన్నవరం సీఐ బి. వెంకట శివప్రసాద్ విజ్ఞప్తి చేశారు. సీఐ మాట్లాడుతూ.. తుఫాన్ వేగం పెరుగుతోంది. అందువల్ల ఎవరు బయటకు రావడం గాని, ప్రయాణాలు పెట్టుకోవడం గాని చేయకూడదు. సాధ్యమైనంత వరకు అందరూ ఇళ్లల్లోనే సురక్షితంగా ఉండాలి. వచ్చే పది గంటలు అత్యంత కీలకం, ప్రమాదకరం అని తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయే అవకాశం ఉన్నందున టార్చిలైట్స్, క్యాండిల్స్ సిద్ధంగా ఉంచుకోవాలని, మొబైల్ ఫోన్లు పూర్తిగా ఛార్జ్ చేసుకోవాలని సూచించారు. మంగళవారం సాయంత్రం 6 గంటల నుండి అత్యవసర సేవలు (పాలు, కూరగాయలు, మెడికల్ దుకాణాలు) మినహా అన్ని షాపులు మూసివేయాలి. అత్యవసర పరిస్థితుల్లో హెల్ప్ లైన్ నంబర్లకు లేదా సచివాలయ సిబ్బందికి, సమీప పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించండి అన్నారు. ప్రతి ఒక్కరూ తమ భద్రత కోసం జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి అని సీఐ బి. వెంకట శివప్రసాద్ ప్రజలకు సూచించారు.



## ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులను కలిసిన దొండపాటి విజయ్ కుమార్

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను నేపథ్యంలో రెండో రోజు ముందస్తు జాగ్రత్త చర్యలను మైలవరం ఎంపీడీవో, స్థానిక నాయకులతో కలిసి దొండపాటి విజయ్ కుమార్ ఏర్పాట్లు పరిశీలించారు.మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు ఏపీ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రెండో రోజు మైలవరం మండలం కీర్తిరాయునిగూడెం గ్రామంలో ఎన్ఎస్పి కాలువ ప్రమాదకారంగా వున్నది అని సమాచారం తెలిసిన వెంటనే ఎంపీడీవోకి పరిస్దితిని తెలియజేశారు. అదే విధంగా పూరిళ్ళలో నివాసం ఉంటున్న గ్రామస్తులను కలుసుకుని వారిని పునరావాస కేంద్రాలకు రావాలని లేని పక్షంలో మీ బందువుల ఇళ్ళకు వెళ్ళాలని ఈ రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చనుమోలు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నాగబాబు, లోయ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి కిషోర్, వీఆర్వో రవి, సచివాలయ సిబ్బంది, తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుంటముక్కలలో పునరవాస కేంద్రాలు ఏర్పాట్లు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు కుంటముక్కల గ్రామంలో ముంతా తుఫాన్ దృష్ట్యా బుడమేరు పరివాహక ప్రాంతాల్లో ఇటుక బట్టిలలో పని చేస్తున్న వలస కార్మికులను గుర్తించి కుంటముక్కల లో రెండు పునరావస కేంద్రాలను విజయవాడ సబ్ కలెక్టర్ కావూరు చైతన్య ప్రారంభించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా ఇటుక బట్టీల్లో పనిచేసే వలస కార్మికుల సౌకర్యార్థంకుంటముక్కల గ్రామ ము లోని ప్రభుత్వ పాఠశాలలో రెండు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 76 మంది వలస కార్మికులను అధికారులు గుర్తించారు.వీరికి భోజనం వసతీ పాటు, మందులు ఉచితంగా ఇవ్వనున్నట్లు రెవిన్యూ అధికారులు తెలిపారు.అలాగే ఈ పునరా వస కేంద్రంలో ఉచిత వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓరిస్సా రాష్ట్రం నుండి కుంటముక్కల గ్రామాలు ఇటుక బట్టీలలో పనిచేయటానికి కార్మికులు ప్రతి ఏడాది వస్తున్నారు. తుఫాను ప్రభావం వల్ల కార్మికుల కు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలలో తల దాచుకోవటం కోసం తమకు రక్షణ బంధంగా ఉన్న ప్రభుత్వానికి, అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్ కావూరు చైతన్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు,ఆర్ ఐ వి. మణిందర్ సింగ్ స్థానిక సొసైటీ ప్రెసిడెంట్ సుఖవాసి శ్రీహరి, గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకొండలమ్మ ఆలయ 17వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు



**గుడ్లవల్లేరు అక్టోబర్ 28 మేజర్ న్యూస్:** వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో ఈరోజు 17వ వార్షికోత్సవం సంధర్భంగా ప్రాతః కాల సమయములో శ్రీ అమ్మవార్కి అభిషేకం, ఉదయం 08.00 గంటల నుండి శ్రీ అమ్మవారికి వివిధ రకముల పుష్పములతో పుష్పార్చన మంత్ర పుష్పం అనంతరం తీర్ధప్రసాదములు వినియోగం జరిగినది. ఈ కార్యక్రమమునకు ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే మోహన్, సభ్యులు తూము రాజ్య లక్ష్మి, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, వడ్లమూడి రవీంద్ర బాబు ఇంకనూ, కౌతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, వడ్లమన్నాడు జనసేన పార్టీ నాయకులు పెన్నేరు నాగ వెంకట లీల శేఖర్, గుడ్లవల్లేరు కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ వెనిగండ్ల నాగేశ్వరరావు ఇంకనూ కూటమి నాయకులు ఈ పూజా కార్యక్రమమునకు హాజరైనారు. అని తమ పత్రికలో వార్తగా ప్రచురించవలసినదిగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు తెలియజేసినారు.

# మేమున్నామంటూ ఆర్డీవోల భరోసా...







**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ :** విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య మంగళవారం విజయవాడ అర్బన్ పరిధిలోని చిట్టినగర్, గుణదలతో పాటు మొగల్రాజపురంలో కొండచరియల ముప్పు ఉన్న ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటికే దాదాపు 500 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. అప్రమత్తంగా ఉండాలని.. నిర్లక్ష్యం చేయకుండా పునరావాస కేంద్రాలను ఉపయోగించుకోవాలని సూచించారు. విజయవాడ నగరంలో ప్రమాదకరంగా ఉన్న ఆర్టీఏ కార్యాలయం గోడ అంచున నివసిస్తున్న 13 కుటుంబాలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించారు. వీఎంసీ, ఆర్ అండ్ బి అధికారుల సహకారంతో శిథిలావస్థలో ఉన్న ఆ గోడను తొలగించారు. మాచవరం అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రం, ఆర్ఆర్ పేట పునరావాస కేంద్రం, మాచవరంలో దుర్బలంగా (వల్నరబుల్) భవనాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. బుడమేరు కాలువ ప్రవాహాన్ని మధ్యకట్ట నుంచి గూడవల్లి వరకు పరిశీలించారు.

తిరువూరు ఆర్డీవో కె.మాధురి.. ఎ.కొండూరు, రెడ్డిగూడెం, విస్సన్నపేట మండలాలలో విస్తృతంగా పర్యటించారు. ఆయా మండలాల సత్వర స్పందన బృందాలతో (రాపిడ్ రెస్పాన్స్ టీమ్స్) సమావేశమై, పలు సూచనలు చేశారు. ఎ.కొండూరు ఎంపీడీవో కార్యాలయంలో విపత్తు ప్రతిస్పందనకు సిద్ధంగా ఉంచిన యంత్ర సామాగ్రిని, కంభంపాడు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో, రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురంలో, రెడ్డిగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో, విస్సన్నపేట మండలంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించి పూర్తి సన్నద్ధతతో ఉండాలని అధికారులకు సూచించారు. నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ అనాసాగరం, నందిగామ బీవీఆర్ కాలనీలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి ఐతవరం గ్రామంలో వరి పొలాలను, రైతు సేవా కేంద్రాన్ని, పునరావాస కేంద్రాన్ని, నందిగామలో వరద ముప్పు ఉంచి ఉన్న డీవీఆర్ కాలనీని పరిశీలించారు. జగ్గయ్యపేటలో పురపాలక సంఘ కార్యాలయంలో విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంచిన యంత్ర సామాగ్రిని, జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు.

## వైసీపీ బీసీ సెల్ నాయకుడు చెన్నూరంగారావు విజ్ఞప్తి



**నాగాయలంక అక్టోబర్ 28 మేజర్ న్యూస్ :** దివిసీమ ప్రాంతంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో నిత్యం వరద ప్రవాహాలతోను భారీ వర్షాలతో మత్స్యకారులకు వేటలేక చేసే పని లేక నానా ఇబ్బందులు పడుతున్నారు కూటమి ప్రభుత్వం వచ్చినాక మత్స్యకార భరోసా 20 వేల రూపాయలు ఒక సంవత్సరం ఇవ్వలేదు, చాలామంది అర్హులకు రాలేదు దురదృష్టవశాత్తు తుపానులు వరుసగా రావడం వలన సగం రోజులు వేట తీయడం లేదు అర్హులకు మత్స్యకార భరోసా లభించుటలేదు వేట చేయని మత్స్యకారులకు మాత్రం కార్డులో ఉన్నవి అన్ని సా కుతో వేటకు రాకపోయినా వారికి మాత్రం మత్స్యకార భరోసా కింద నగదు జమ చేయుచున్నారు కావున మత్స్యకారుల యందు దయ వుంచి ఉచిత బియ్యం ఒక్కొక్క కుటుంబమునకు 5000 రూపాయలు, గత సంవత్సరం ఇవ్వవలసిన మత్స్యకార భరోసా 20 వేల రూపాయలు మంజూరు చేసి జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలని ఆదుకోవాలని ఈరోజు వైయస్సార్ పార్టీ బిసి సంఘం జాయింట్ సెక్రటరీ చెన్ను రంగారావు పాత్రికేయ సమావేశంలో మత్స్యకారులకు వేట మీద జీవించు కుటుంబాలకు న్యాయం చేయమని తుపాను దృష్ట్యా ఆదుకోమని కోరి ఉన్నారు.

## పునరావాసకేంద్రంలో పండ్లు బిస్కెట్లు పంపిణీ



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మొంథా తుపాన్ కారణంగా మండల పరిధిలోని తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలోని బాధితులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పళ్ళు బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. గురజాడ గ్రామానికి చెందిన 180 మంది ఎస్టీలు పునరావాస కేంద్రానికి రాగా వారికి పామర్రు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ ఆదేశాల మేరకు గురజాడ గ్రామ 10వ వార్డు మెంబర్ ఇటుకల నాగరాజు సహకారంతో ఆ పార్టీ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, మండల ప్రధాన కార్యదర్శి గొరికిపూడి బుజ్జి, ఎంపీటీసీ సభ్యులు గుర్విందపల్లి వంశీ, పామర్రు ముస్లిం మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, డాక్టర్స్ విభాగం పామర్రు నియోజకవర్గ అధ్యక్షులు దిట్టకవి శ్రీనివాస చార్యులు, మండల కార్యదర్శి కంభపు లక్ష్మయ్య, మట్ట మహేష్, గురజాడ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు మాధవరపు బాబురావు, కాల బాబు, కాకుల నాగార్జున, ఇటుకల ప్రవీణ్, రాజులపాటి కృష్ణ తదితరులు పునరవాస కేంద్రంలో ఉన్న బాధితులకు పండ్లు, బిస్కెట్ లు అందజేశారు.




## పామర్రు లోని పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు, నాయకులు

**పామర్రు మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్ కారణంగా పామర్రు లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను పలువురు అధికారులు, నాయకులు పర్యవేక్షించారు. మండల కేంద్రమైన పామర్రు లోని శ్రీ కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కేంద్రంలో బాధితులకు అందిస్తున్న ఆహారం ఇతర ఏర్పాట్లు గూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం నుండి ఈ శిబిరం ఏర్పాటు చేయగా తొలి రోజున తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించి బాధితుల భోజన ఏర్పాట్లు పరిశీలించార. మంగళవారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, అలాగే పిల్లలకు అందిస్తున్న పాలు, బిస్కెట్లు వంటి వాటిని అధికారుల బృందం పర్యవేక్షించింది. అందరికీ సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ఎస్.వెంకట్రావు తెలిపారు. మండల పరిధిలోని కొండిపర్రు, ఉరుటూరు, కురుమద్దాలి, జుజ్జువరం, కొమరవోలు, తదితర గ్రామాలతోపాటు పామర్రు శివారులోని శ్యామలాపురం, నాగులేరు గట్టుపై నివసిస్తున్న వారిని శిబిరాలకు తరలించినట్లు స్థానిక తహసిల్దార్ జి. రవికాంత్ తెలిపారు ఈ శిబిరంలో మంగళవారం దాదాపు 250 మందికి పైగా బాధితులు ఉన్నారు. మంగళవారం శిబిరాన్ని స్థానిక సీఐ వి.శుభాకర్, ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్, ట్రైనీ ఎస్ఐ ఎల్.చంద్రకళ తదితరులు సందర్శించి బాధితులను వారికి అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, మధ్యాహ్న సమయంలో భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ కేతావత్తు కస్తూరి, పంచాయతీ కార్యదర్శి ఏ. సలీం, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఏ.రాము, మండల పరిషత్ పర్యవేక్షణ అధికారి మారుతీ రావు తదితరులు ఈ శిబిరాన్ని పర్యవేక్షిస్తున్నారు. అలాగే ప్రత్యేక వైద్య శిబిరమును ఈ పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేయగా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఈ వైద్య శిబిరంలో ఉన్నారు.



# మొంథా తుఫాను నేపథ్యంలో విస్తృతమైన చర్యలు








**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను నేపథ్యంలో విస్తృతమైన చర్యలు చేపట్టామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. నగరంలో 41 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయటమే కాకుండా అందులో వచ్చిన ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు అన్ని కల్పిస్తున్నామని, ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు 146 మందికి భోజన సౌకర్యాలు కల్పించామని అన్నారు. లోతట్టు, కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఆటోల ద్వారా మైక్ ల ద్వారా నిరంతరాయంగా సురక్షితమైన ప్రదేశాలకు తరలించేందుకు అవగాహన కల్పిస్తున్నామని, మరోవైపు ప్రజలకు ఎటువంటి ప్రమాదకరమైన సంఘటనలు చోటు చేసుకోకుండా నగర పరిధిలో గల ప్రమాదకరమైన 60 వృక్షాలను, హోర్డింగ్లను, తొలగించామని అందులో భాగంగా 243 హోర్డింగ్లు, పాత భవనాల్లో నివసిస్తున్న 49 కుటుంబాలకు సురక్షితమైన ప్రదేశాలకు తరలించామని, ప్రమాదకరమైన ప్రదేశాలలో నివసిస్తున్న 102 కుటుంబాలను సురక్షితమైన ప్రదేశాలకు తరలించమని అన్నారు. నగర పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి భంగం వాటిల్లకుండా సోమవారం రాత్రి కంపాక్టర్ బిన్లు అన్నిటినీ శుభ్రపరిచారని, చౌకింగ్ పాయింట్లలో వ్యర్థాలను తొలగించేందుకు అదనంగా 100 పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేశారని, పునరావాస కేంద్రాలలో ప్రజలకు దోమల వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అదనంగా మలేరియా సిబ్బందిని పెట్టి ఫాగింగ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

నగర పరిధిలో గల డ్రైన్లలో డీసిల్టింగ్ ప్రక్రియను 20 జెసిబిలతో 9 లాంగ్ ఆర్మ్ తో, ప్రత్యేక సిబ్బందితో వేగవంతంగా చేయిస్తున్నారని, నీటి నిల్వలు ఉన్నచోట 13 పంపు సెట్లు, 78 ఆయిల్ ఇంజన్లతో మోటార్లు, 28 గుల్పేర్ లు, 29 ట్రాక్టర్ల సహాయంతో తొలగిస్తున్నారని, నగర పరిధిలోగల 13 ప్రమాదకరమైన విద్యుత్ స్తంభాలను మార్చారని కమిషనర్ తెలిపారు. నగర పరిధిలోని 41 రిహాబిలిటేషన్ సెంటర్ అన్నిటిలోనూ తీసుకోవాల్సిన సురక్షితమైన అగ్నిమాపక చర్యలను, వియంసి ఫైర్ వింగ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అక్కడున్న సిబ్బందికి సురక్షితమైన చర్యలపై అవగాహన కల్పిస్తున్నారని కమిషనర్ తెలిపారు.

# మొంథా తుపాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే ప్రమాదం ఉన్న నేపథ్యంలో 6వ డివిజన్ బి.ఆర్. నగర్ ఒకటవ లైన్ నుండి 6వ లైన్ వరకు, 5వ డివిజన్ అమ్ము కళ్యాణమండపం ఎదురు గల కొండ అంచు ప్రాంతాల్లో టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ మంగళవారం పర్యటించారు. కొండ అంచుల్లో నివసిస్తున్న ప్రజలను ఇంటింటికి వెళ్లి గద్దె క్రాంతి కుమార్ అప్రమత్తం చేస్తూ, ఎప్పుడైనా కొండరాళ్లు జారిపడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇళ్లను తాత్కాలికంగా ఖాళీ చేసి పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వం పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల





సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ప్రజలు వర్షాలు, గాలుల సమయంలో జాగ్రత్తగా ఉండాలని, కొండరాళ్లు, చెట్లు, విద్యుత్ స్తంభాలు పడే ప్రమాదం ఉన్నందున బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్త వహించాలని గద్దె క్రాంతి కుమార్ సూచించారు. ఈ సందర్భంగా 5వ డివిజన్ అమ్ము కళ్యాణమండపం ఎదురు కొండ అంచు ప్రాంత ప్రజలు తమకు కేటాయించిన పునరావాస కేంద్రం దూరంగా ఉందని, దగ్గరలో ఏర్పాటు చేయాలని కోరగా, గద్దె క్రాంతి కుమార్ వెంటనే అధికారులతో మాట్లాడి వారికి సమీపంలోని వేరొక పునరావాస కేంద్రం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. గద్దె క్రాంతి కుమార్ తో పాటు పదాల గంగాధర్, మొకర గురునాథం, బచ్చలగురి అజయ్, షేక్.షరీఫ్, వడ్డీ సుబ్బారావు, పి.నాగు, ఆర్. బ్రహ్మేశ్వరరావు, కట్టేవరపు కిషోర్, పి.రంగా తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి పర్యటనలతో ప్రజలకు భరోసా







**నందిగామ, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లాలో మొంథా తుపాను వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ఉండేందుకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సారథ్యంలో పటిష్ట చర్యలు చేపట్టారు. అధికారులంతా క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా లేదో పరిశీలించారు. ముప్పు పొంచి ఉన్న ప్రాంతాలను, పునరావాస కేంద్రాలను జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్డీవో కె.మాధురి సందర్శించి, అధికారులకు సూచనలు చేశారు. పునరావాస కేంద్రాల్లో అన్ని సౌకర్యాలూ ఉన్నాయో లేదో తనిఖీ చేశారు. మండలస్థాయి విపత్తు స్పందన బృందాలతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని బృందాల సిబ్బందితో మాట్లాడి ఏమాత్రం అలసత్వానికి తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ కంచికచర్ల మండలంలోని పరిటాల చెరువుతో పాటు స్థానికంగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని, వాటర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించారు. నందిగామ మండలం ఐతవరం గ్రామంలో వరి పొలాలను, రైతు సేవా కేంద్రాన్ని, పునరావాస కేంద్రాన్ని, నందిగామలో వరద ముప్పు ఉంచి ఉన్న డీవీఆర్ కాలనీని పరిశీలించారు. జగ్గయ్యపేట పురపాలక సంఘ కార్యాలయం, చిల్లకల్లు ఎంపీడీవో కార్యాలయంలో విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంచిన యంత్ర సామాగ్రిని, జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని, మొబైల్ టవర్ను పరిశీలించారు. తుపాను సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ అధికారుల సూచనలు పాటించాలని, అవసరమైతే పునరావాస కేంద్రాలను ఉపయోగించుకోవాలని జేసీ ఇలక్కియ సూచించారు.



## రైతులు పంటపై తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**హనుమాన్ జంక్షన్ మేజర్ న్యూస్ :** మొంథా తుపాను కారణంగా వరిచేలు తడిచిపోయిన రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఓ రంగనాధ్ బాబు తెలిపారు. బాపులపాడు మండలం ఆరుగొలను, ఓగిరాల గ్రామాల్లో మంగళవారం క్షేత్రస్థాయిలో వరిపొలాలను పరిశీలించారు.నేలకొరిగిన వరిపంటపై వర్షాలు తగ్గిన తరువాత ఉప్పుద్రావణాన్ని పిచికారి చేయడం ద్వారా మొలకెత్తడాన్ని నివారించవచ్చని సూచించారు.అధికవర్షాల నేపథ్యంలో పొలాల్లో నీటిని తక్షణం ఖాళీ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పనలపై పడేవిధంగా పిచికారీ చేయాలన్నారు. ఒక వేల పొలంలో నీరు నిలిచి ఉన్నట్లయితే పనలను గట్ల పైకి తెచ్చుకొని విడగొట్టి ఉప్పు ద్రావణం చల్లుకోవాలన్నారు. వర్షాలు తగ్గి ఎండ రాగానే పనలను తిరగేసి ఎండబెట్టి నూర్చుకోవాలన్నారు. కల్లాల మీద ఉన్న ధాన్యాన్ని వర్షానికి తడవకుండా భద్రపరుచుకోవాలని, నూర్చిన ధాన్యం 2-3 రోజులు ఎండ బెట్టడానికి వీలు కాకపోతే కుప్పలలో గింజ మొలకత్తడమే గాక రంగు మారి చెడు వాసన వస్తుందని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో నష్టాన్ని నివారించడానికి ఒక క్వింటాలు ధాన్యానికి ఒక కిలో ఉప్పు, 20 కిలోల పొడి ఊక కలిపి దాన్యం పోగు పెట్టడం వల్ల మొలకత్తకుండా, చెడిపోకుండా ఉంటాయని వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పూరిగుడిసెలు,రేకు ఇళ్లను ఖాళీ చేసి పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బేతా శ్రీనివాసరావు, శేషుకుమార్ పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత





**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషీన్లు (ఈవీఎం), వీవీప్యాట్ల గోదాముకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని.. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీల్లో భాగంగా విజయవాడ గ్రామీణం, గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక పరికరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని సూచించినట్లు పేర్కొన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, గునుపూడి రామయ్య (తెదేపా), వై.ఆంజనేయరెడ్డి (వైఎస్ఆర్సీపీ), జగడం శ్రీనివాసరావు (జనసేన), కందుల పరమేశ్వరరావు (ఆమ్ఆద్మీపార్టీ), తరుణ్ కాకాని (బీజేపీ), కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుడమేరులో ఉన్న వ్యర్థాలను తొలగించండి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** బుడమేరులో ఉన్న గుర్రపుడెక్కలను, వ్యర్థాలను తొలగించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా అజిత్ సింగ్ నగర్, బుడమేరు, దాబా కొట్లు, అయోధ్య నగర్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బుడమేరు కాలువలోని వ్యర్థాలను తొలగించాలని, నగరంలో డీసిల్టింగ్ పనులను నిరంతరాయంగా చేస్తుండాలని, నీరు ప్రవాహానికి ఏమాత్రం ఆటంకం లేకుండా వ్యర్థాలను తొలగించేటట్టు అధికారులు పరివేక్షిస్తుండాలన్నారు. అజిత్ సింగ్ నగర్ ఎంకే బిగ్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంను క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడ వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తాగునీరు, వాడుకనీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ, పడుకునేందుకు సౌకర్యాలు, భోజన సదుపాయం వంటి అంశాలలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అయోధ్య నగర్ లో గల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని, ఏమైనా మరమ్మతులు ఉన్నచో వెంటనే చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో బయాలజీ కామేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలను అన్ని విధాల ఆదుకుంటాం..

**ప్రజలకు ఆహారం, మంచినీరు సౌకర్యాలతో పాటు ఉచిత వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేశాం**

**మంత్రి కొల్లు రవీంద్ర**







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మొంథా తుఫాను వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఉదయం మంత్రిమచిలీపట్నం మండలంలోని సుల్తానగరం గోల్డ్ కన్వెన్షన్ హాల్, 50 వ డివిజన్లోని నారాయణపురంలోనీ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.అక్కడ మోటార్లతో మురికి కాలువలోని నీటిని పక్కనున్న చెరువులోకి తోడే కార్యక్రమాన్ని మంత్రి పరిశీలించారు. సుల్తానగరంలో మంత్రి మురుగునీటి వ్యవస్థను పరిశీలించారు. అనంతరం 50 వ డివిజన్ నారాయణపురంలోనీ వార్డు సచివాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్నీ అక్కడే పై భవనం లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. మంత్రి డివిజన్లోని వీధులన్నీ కాలినడకన వర్షపు నీటిలోనే తిరిగి అక్కడి ప్రజలతో మమేకమై వారు ఎలా ఉన్నారంటూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్లో మురికి కాలువలు వర్షపు నీటితో నిండిపోయి పొంగి రోడ్డుపైనా నిలిచిపోవడం మంత్రి గమనించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ రహదారి ఎత్తు తగ్గడంతో వర్షపు నీరు ఇండ్లలోకి వస్తుందని, మోకాటి లోతులో నీరు ఉందని,పిల్లలు జ్వరాలు జబ్బులతో చాలా ఇబ్బంది పడుతున్నామని, కొందరు ఇల్లు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి వెంట నే స్పందిస్తూ వారు ఎలాగున్నారు అని తెలుసుకోవడానికి తాను వచ్చానని అంటూ వారి ఇబ్బందులను తొలగించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నారాయణపురంలోనే సుందరయ్య భవన్లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశామని, అక్కడ ప్రజలకు ఆహారము మంచినీరు తదితర సౌకర్యాలతో పాటు ఉచిత వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేశామన్నారు. శిబిరాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మచిలీపట్నం నగరంలోని 40, 42, 50 డివిజన్లో, శివగంగ ప్రాంతంలో వర్షపు నీరు నిలిచి ప్రజలు కొంత ఇబ్బంది పడుతున్నారు.వర్షపు నీటిని తోడేందుకు మోటార్లను ఏర్పాటు చేసి బయటకు దూరంగా మళ్ళిస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మచిలీపట్నం నియోజకవర్గంలో 18 సహాయక శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. అందులో దక్షిణంలో 11, ఉత్తరంలో 7 సురక్షిత పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇంకా అవసరమైతే అదనంగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఆ కేంద్రాల్లో మంచినీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలతో పాటు వారికి కావలసిన మంచి ఆహారం అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా ఉచితంగా వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశామని, జ్వరము, జలుబు, దగ్గు తదితర అవసరమైన మందులను అందుబాటులో ఉంచామన్నారు.రెవిన్యూ, పోలీసు, మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారని ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనించుకుంటూ తగిన విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. నారాయణపురంలో సుందరయ్య భవన్ లోని వార్డు సచివాలయంలోనే పునరావాస సహాయక శిబిరాన్ని, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు ఎవరైనా సరే ఇబ్బంది పడకుండా ఆ శిబిరంలో సురక్షితంగా ఉండి ప్రభుత్వం కల్పిస్తున్నసౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా మునిసిపల్ కార్మికులతో ఎప్పటికప్పుడు పారిశుధ్యం ఏర్పాట్లు చేయిస్తున్నామన్నారు. ఇటీవల మురికి కాలువల్లో పూడికలు తీయడంతో పాటు ఆక్రమణలు కూడా తొలగించడం వలన వర్షపు నీటి పారుదల సాఫీగా జరుగుతుందన్నారు. ప్రస్తుతం 13 కోట్ల రూపాయలతో మురికినీటి వ్యవస్థను బాగుపరుస్తున్నామని మరో 60 కోట్ల రూపాయలు కూడా మురుగునీటి వ్యవస్థ మెరుగుపరిచేందుకు ఖర్చు చేస్తున్నామన్నారు. మచిలీపట్నం నగరంలో మురుగునీటి సమస్య లేకుండా శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రజారోగ్య శాఖ ద్వారా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, తహసిల్దారు మధుసూదన్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, స్థానిక నాయకులు ఇలియాస్ భాష, వెంకటస్వామి, వెంకన్న తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## అన్ని సౌకర్యాలతో పునరావాస కేంద్రాలు

### ఆహార నాణ్యత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టండి

### పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 28, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎక్కడా ఎవరికీ ఇబ్బంది లేకుండా ప్రజా భద్రత, క్షేమమే లక్ష్యంగా తుపాను ప్రతిస్పందన చర్యలు తీసుకున్నామని.. విజయవాడ అర్బన్, గ్రామీణప్రాంతాలతో పాటు నందిగామ, తిరువూరు డివిజన్లలోనూ అన్ని సౌకర్యాలతో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మంగళవారం మొంథా తుపానుకు సంబంధించి క్షేత్రస్థాయి తనిఖీల్లో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ విజయవాడ విజయవాడ అర్బన్ పరిధిలోని విద్యాధరపురం జీఎన్ఆర్ స్కూల్‌లో, రాజరాజేశ్వరిపేటలోని పునరావాస కేంద్రాలని తనిఖీ చేశారు. అప్పటికే ఈ కేంద్రంలో 23 మంది ఉండగా.. వారితో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ.. అల్పాహారంతో పాటు భోజనం, తాగునీరు, వైద్య సేవలు.. ఇలా ప్రతి విషయంలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలని, ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడొద్దని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్యంపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలని.. ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పునరావాస కేంద్రంలో టీవీ కూడా ఏర్పాటుచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.







### ఎంపియుపి స్కూల్‌లో పునరావాస కేంద్రం ఏర్పాటు

**విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ :** మొంథా తుఫాన్‌తో బారీగా కురుస్తున్నా వర్షాల వల్ల ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం పి నైనవరంలో ఎంపియుపి స్కూల్‌లో పునరావాస కేంద్రంని ఏర్పాటు చేశారు. తుఫాన్ ప్రభావం వల్ల లోతట్టు ప్రాంతా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శి అజేంద్ర పంచాయతీ సిబ్బందికి, సచివాలయ సిబ్బందికి, మెడికల్ అధికారులకు ముఖ్య సూచనలు జారీ చేశారు. ఈదురు గాలులతో కూడిన వర్షాలు ఎక్కువగా పడటం వల్ల అవసరమైతే తప్ప ఎవరు బయటకు రాకూడదని, పంచాయతీ సిబ్బంది ద్వారా అందరికీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అజేంద్ర విఆర్ఓ రిజ్వానా బేగం, హెల్త్ అసిస్టెంట్ కె.మురళి కృష్ణ, ఆశ వర్కర్లు, గ్రామ సచివాలయం మహిళా పోలీసు పి.వెంకట ప్రియాంక, డిజిటల్ అసిస్టెంట్ యస్.మీనా దేవి, అంగన్వాడీ వర్కర్ జి.సుకన్య, గుమస్తా పి. ప్రసాద్ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999